మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 191
పేజీలు : 4

సోమవారం 09.02.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## స్వామివారిని దర్శించుకున్న సీఎం



**టి మీడియా, ఫిబ్రవరి 8,జయశంకర్ భూపాలపల్లి:** జిల్లా, రేగొండ మండలం, కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు.దేవాలయ అతిథి గృహంతో పాటు ఇతర అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దేవాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

## ఉన్న జిల్లాలను..

# తొలగించేది లేదు



- కొత్త జిల్లాల ఏర్పాటు లేదు
- సీఎం రేవంత్ రెడ్డి




**టీ మీడియా ,ఫిబ్రవరి 8, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న సీఎం రేవంత్?రెడ్డి ఉన్న జిల్లాలను తొలగించేది లేదని, కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. దీనిలో భాగంగా జిల్లాలోని గుణపురం మండలం చెల్పూర్ పరిధిలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాలంతే ప్రజలతో చర్చించే చేస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు, ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయంపై కొందరికి విషం చిమ్మడమే పని అని విపక్షాలను విమర్శించారు. మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని ఉద్ఘాటించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదని వెల్లడించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని సీఎం రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదని వెల్లడించారు.

### ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప ఉద్యమ నేత

ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉందిని సీఎం పేర్కొన్నారు. దేశానికే నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహించారని ఆయన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కీలక పాత్రపోషించిందని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ గొప్ప ఉద్యమ నేత అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశామని వెల్లడించారు.

### ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడత

2004-14 మధ్య 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎవరికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందా అని ప్రశ్నించారు. అయితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు ఇచ్చాయని విమర్శించారు. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు అని పునరుద్ఘాటించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్ని బీఆర్ఎస్‌కు అని వారు అంటే ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్ని కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పానని సీఎం పేర్కొన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ఇళ్లన్నీ నిర్మించుకొమ్మని అన్నారు. ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇల్లు రెండోవిడత ఇస్తామని వెల్లడించారు.

### పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి


దక్షిణ కుంభమేళాగా సమ్మక్క-సారలమ్మ జాతరను జరుపుకున్నామని సీఎం పెర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీఇచ్చారు. అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.

### ఈడీ కేసులతో అవమానిస్తున్నారు

కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారని సీఎం పేర్కొన్నారు. కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి నేను ముఖ్యమంత్రినా అని కిషన్‌రెడ్డి చెప్తున్నారని తెలిపారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ కేసులతో రాహుల్‌గాంధీని వేధిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదని కేంద్రాన్ని నిలదీశారు. ఫార్మలా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసే వరకు కిషన్‌రెడ్డి పేరు కిషన్‌రావే అని అన్నారు. కేసీఆర్‌కు దొంగ పుత్రుడు కేటీఆర్ దత్త పుత్రుడు కిషన్‌రెడ్డి అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితిఅని విమర్శల వర్షం కురిపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. బీజేపీ సాయానికి 8 ఎంపీ సీట్లను బీఆర్ఎస్ ఇచ్చిందిని చెప్పారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు బీఆర్ఎస్ సహాయపడుతోందన్నారు.

### ఏనాడైనా వచ్చారా?

కేసీఆర్, మోదీని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ చెప్తున్నాయని సీఎం అన్నారు. మోదీ ఫొటో చూసి ఓటు వేయాలంటున్నారు గల్లీలో సమస్యలను మోదీ వచ్చి తీరుస్తారా అని ప్రశ్నించారు. పిల్లగాడిని చూసి పిల్లనిస్తారా, పెళ్లి పెద్దను చూసి పిల్లనిస్తారా? అంటూ విమర్శించారు. మనవారిని గెలిపిస్తే ఇక్కడే ఉంటూ మన పనులు చేస్తారని హామీ ఇచ్చారు. తన దగ్గరకు వచ్చి సంతకాలు పెట్టించుకునే చనువు మీ నాయకుడికి ఉంది అని పేర్కొన్నారు. ఏనాడైనా మోదీ భూపాలపల్లి వచ్చారా? అని అడిగారు. కేసీఆర్, మోదీని చూసి ఓటు వేస్తే మోసపోతారని ప్రజలకు విజ్ఞప్తి చేశారురెండేళ్లలో మున్సిపాల్టీలకు రూ.17,442 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ మున్సిపాల్టీలకే రూ. 6,016 కోట్లు కేటాయించామని వెల్లడించారు. కౌన్సిలర్ ఎవరో ఉంటే ఎమ్మెల్యేను అడగలేదన్నారు. ఎమ్మెల్యే సహకారం లేకపోతే తాను కూడా నిధులు ఇచ్చే పరిస్థితి ఉండదని తెలిపారు. ఇంటిల్లిపాదికి కేసీఆర్ పదవులు ఇచ్చారని విమర్శించారు. మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ భూపాలపల్లికి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు.



## సొమ్ముకోసం కేసీఆర్ కుటుంబంలో

# గొడవలు

### మంత్రి సీతక్క

**టి మీడియా, ఫిబ్రవరి 8, యాదాద్రి భువనగిరి:** పదేండ్లుపాలించి దోచుకున్న సొమ్ముకోసం కేసీఆర్ కుటుంబంలో అన్నాచెల్లి బంధాలను మర్చి ఆస్తుకోసం గొడవలు పడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.కేసీఆర్ పాలనలో మున్సిపాలిటీలకు మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు మంత్రి సీతక్క.బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం..బీఆర్ఎస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మురిగిపోయినట్లే.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు సీతక్క.భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్? అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మంత్రి సీతక్క కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు

### 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు

**టి మీడియా, ఫిబ్రవరి 8, అమరావతి:** రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి.

– కుప్పానికి తొలిసారి నీరు



హంద్రీ-నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ్తుంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు.

–పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు

అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్ల్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు.

పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి.

'జిందాల్' సహకారంతో అక్కడ స్టాప్ లాగ్

అలాగే 2024 ఆగస్టు నెలలో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ప్రాజెక్టుల మరమ్మతుల నిపుణుడు కన్నయ్యనాయుడిని పిలిపించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడింది. చివరికి 'జిందాల్' సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ గేటును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో నీళ్లు వృథా కాకుండా అడ్డుకోగలిగారు. అక్కడ 33 గేట్ల కాలపరిమితి ముగిసిపోవడంతో కొత్తగా గేట్లు ఏర్పాటు చేసేందుకు రూ.55 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పనులు సైతం ప్రారంభమయ్యాయి. ఎన్డీయే ప్రభుత్వం ధవళేశ్వరం బ్యారేజి, తుంగభద్ర డ్యాం, శ్రీశైలం రిజర్వాయర్, మైలవరం, గుండ్లకమ్మ, సోమశిల, గోరకల్లు, కండలేరు, అవుకు వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు తొలి విడతగా రూ.610 కోట్లతో పనులు చేపట్టింది.అదేవిధంగా కాలువల పూడిక తీత, కాలువల లాకులు, నిర్వహణ, ఇతర నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి గడిచిన 2 సంవత్సరాల్లో 11,359 పనులకు రూ.878 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ.400 కోట్లను సైతం వరకు ఖర్చు చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పనులకు జాతీయ హరిత ట్రైబ్యునల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ ఇబ్బందులు తొలిగాయి.

## ఓటుకు నోటు కేసు రిపోర్టులు సేఫ్

### ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ షికా గోయల్

**టి మీడియా, ఫిబ్రవరి 8, హైదరాబాద్ బ్యూరో**

నాంపల్లి ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ అంశంపై ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ షికా గోయల్ స్పందించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ ఓటుకు నోటు కేసులో రిపోర్టులు సేఫ్‌గా ఉన్నాయని స్పష్టం చేశారు. ఉదయం 10.08 నిమిషాలకు ఎఫ్ఎస్ఎల్ లో అగ్నిప్రమాదం జరిగింది. ఎఫ్ఎస్ఎల్ ఉద్యోగి సాయికృష్ణ సీఐ శ్రీనివాస్ రెడ్డికి సమాచారం అందించారని చెప్పారు. ఘటన స్థలానికి 10.30 నిమిషాలకు అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నారని.. 1.30 నిమిషాలకు మంటలు అదుపులోకి వచ్చాయన్నారు. 2015 సంవత్సరంలో ఏసీబీకి సంబంధించిన కేసు 16 మెటీరియల్స్ ధ్వంసం అయ్యాయని తెలిపారు. కేసుకు సంభంచిన మెటీరియల్స్ 2021 లో ఏసీబీ కోర్టుకు పొందపరిచామని స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసులో రిపోర్టులను ఆల్రెడీ ఏసీబీకి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఇచ్చిందని వెల్లడించారు.ఇక్కడ ఆధారాలు కాలిపోయిన ఏసీబీ దగ్గర ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ షికా గోయల్ తెలిపారు.. "కేసుకు సంబంధించిన ఆధారాలలో ఎలాంటి నష్టం లేదు.. ఓటుకు నోటు కేసులో యథావిధిగా నడుస్తుంది.. 2024 సంవత్సరంలో పంజాగుట్ట పోలీసు స్టేషన్ కి సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ కేసు 136 మెటీరియల్స్ ఎఫ్ఎస్ఎల్‌కి వచ్చాయి. మిగతా మెటీరియల్ అసిస్ట్ చేశాం.. ప్రమాదం జరిగినప్పుడు అందులో 7 మెటీరియల్స్ కాలిపోయాయి.. వీటిని రిట్రివ్ చేస్తాం.. ప్రమాదంపై విచారణ జరుగుతుంది.. ఇంత వరకు ఎంత నష్టం జరిగింది స్పష్టత లేదు.. ఈ కేసుకు సంభంచిన ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది." అని ఆమె స్పష్టం చేశారు.

### ఎఫ్ఐఆర్‌లో ఏముందంటే..

ల్యాబ్ ఘటనపై దర్యాప్తు ముమ్మరం చేశారు. ప్రస్తుతం మరోసారి క్లూస్ టీం ఎస్బి తనిఖీలు కొనసాగుతున్నాయి.. అగ్ని ప్రమాద సమయంలో ఎవరున్నారనే దానిపై ఎస్బి ఆరా తీస్తోంది.. కార్యాలయంలోని సీసీ కెమెరాలు ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్ లో ప్రమాదం జరిగింది.. ప్రమాదంలో 40 కంప్యూటర్లు, హార్డ్ డిస్కులు లాప్టాప్, పెన్ డ్రైవ్ దగ్ధం అయినట్లు గుర్తించారు. . ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేశారు ఎఫ్ ఐ ఆర్ లోని ముఖ్య అంశాలు.. నిన్న నాంపల్లిలోని తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ లో అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం 10:08 గంటలకు కంప్యూటర్ ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రాపర్టీ రూమ్‌లో దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది.ఉద్యోగి సాయి కృష్ణ మంటలను గమనించాడు. భవనంలోని అన్ని ఎంట్రీ ఎగ్జిట్ మార్గాల వివరాలు ఫైర్ సిబ్బందికి అందజేశారు. మధ్యాహ్నం 1:30 గంటలకు మంటలు, పొగ పూర్తిగా అదుపులోకి వచ్చాయి. కంప్యూటర్ ఫోరెన్సిక్ ల్యాబ్, ప్రాపర్టీ రూమ్, కేస్ వెరిఫికేషన్ ఛాంబర్, అనాలిసిస్ ఛాంబర్, సర్వర్ రూమ్లకు నష్టం వాటిల్లింది.హాల్, ఫర్నిచర్, పరికరాలు సహా ఇతర గదులకూ నష్టం జరిగింది. ప్రాణనష్టం, గాయాలు ఏవీ లేవు.



FIRST INFORMATION REPORT

(Under section 173 and 176 BNSS)

T.S.P.M. Orders 470,500

1. District Hyderabad P.S. NAMPALLY Year 2026 FIR No. 48/2026 Date 07-02-2026
2. Acts & Section(s): 0 FIRE ACCIDENT
3. a) Occurrence of Offence: Day Saturday Date & Time From
Date & Time To Prior To 07-02-2026 10:08:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 07-02-2026 10:35:00
General Diary Reference: Entry No 15 Date & Time 07-02-2026 10:35:00



# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**టీ మీడియా ఫిబ్రవరి 08, భూర్గంపాడు :**



భూర్గంపాడు మండలం లో అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతున్న ఇసుకాసురులు. పగలు ప్రశాంతంగా కనిపించే గోదావరి తీరం రాత్రి కాగానే 'ఇసుక' జాతరను తలపిస్తోంది. రాత్రి వేళల్లో యంత్రాల శబ్దాలు, లారీల మోతలతో ఇసుక దోపిడీ నిరంతరాయంగా సాగుతోంది. సారపాక పరిసర ప్రాంతాలలో గోదావరి నది నుంచి ఇసుకను తోడేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. గతంలో ఇసుకను ఒక చోట డంప్ చేసి, ఆ తర్వాత లారీల్లో తరలించేవారు. దీనివల్ల నిల్వలు కనిపిస్తాయని భావించిన ఇసుకాసురులు ఇప్పుడు రూటు మార్చారు. అర్ధరాత్రి వేళ ట్రాక్టర్లతో నది నుంచి ఇసుకను బయటకు తెచ్చి, ముందే సిద్ధంగా ఉంచిన లారీల్లోకి జేసీబీల సాయంతో నేరుగా ఎక్కించేస్తున్నారు. తెల్లవారే సరికి ఇసుక తరలిపోయిన చోట మైదానంలా కనిపిస్తుంది. దీంతో తనిఖీలకు వచ్చే అధికారులకు ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారు. గ్రామంలోని కొందరు బాధ్యతాయుతమైన పౌరులు అక్రమ రవాణాను గమనించి ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రాకపోవడం గమనార్హం. పోలీసులు వచ్చి వెళ్లిన కాసేపటికే మళ్లీ యథావిధిగా ఇసుక తరలింపు మొదలవుతోంది. శనివారం రాత్రి కూడా భారీ ఎత్తున ఇసుక దోపిడీ సాగినా, సంబంధిత శాఖల అధికారులు కనీసం అటువైపు చూడకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'మామూళ్ల' పర్వం నడిచిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ స్థాయి పెద్దల అండదండల తోనే ఈ దందా సాగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, సారపాక గోదావరి తీరంలో జరుగుతున్న ఈ 'రాత్రి జాతర' కు అడ్డుకట్ట వేయాలని, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో గోదావరి తీరం మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.



# కాండం తొలిచే పురుగు, కత్తెర పురుగులు

**-వ్యవసాయ శాఖ అధికారి**

**టీ మీడియా ,ఫిబ్రవరి 8, తిరుమలాయపాలెం :**



తిరుమలాయపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో మొక్కజొన్న పంటను కత్తెర పురుగు కాండం తొలిచే ఆశించినట్లయితే తగు జాగ్రత్త చర్య తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి రైతులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కజొన్నలో కత్తెర పురుగు మరియు కాండం తొలిచేపురుగు ఆశించినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న పంటలో కాండం తొలిచే పురుగు ఆశించినట్లయితే ఆకులను తొలుస్తూ లోపలికి ప్రవేశించి, కాండం లోపల గుజ్జును తిని 'చావు మొవ్వ' ను ఏర్పరుస్తాయి. మొదటి దశలో ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు లేదా తెల్లటి చారలు కనిపిస్తాయి. రెండవ దశలో లార్వాలు కాండం లోపలికి ప్రవేశించి, కాండం లోపల గుజ్జును తింటాయి, దీని వల్ల మొక్క పైభాగం చనిపోతుంది, దీనివల్ల మొక్కలు గిడసబారి, చనిపోతాయి లేదా పొత్తుల సైజు తగ్గి దిగుబడి తగ్గుతుంది. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే, కాండం చివరలో కార్బోఫ్యూరాన్ 3% ఎకరాకు 3 కేజీలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4% జి ఆర్ ఎకరాకు 7.5 కేజీలు వేయాలి లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయవచ్చు.అదే విధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లయితే కత్తెర పురుగు యొక్క మొదటి దశ లార్వాలు ఆకులోని పత్ర హరితాన్ని తినడం వల్ల ఆకులపై తెల్లటి పోర ఏర్పడుతుంది. రెండు మరియు మూడో దశ లార్వాలు ఆకుసుడులలో ఉండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వల్ల విచ్చుకున్న ఆకుల్లో వరుసగా రంధ్రాలు ఏర్పడతాయి. ఎదిగిన లార్వాదశలో ఆకులను బయట నుండి లోపలి వైపుకు తినేస్తాయి. కత్తెర పురుగు నివారణకు స్పైనోసాడ్ 0.3 మిల్లీలీటర్లు లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే క్లోరంట్రానీలిప్రోల్ 0.3 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా ఎకరానికి 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం రెండు మూడు లీటర్ల నీరు కలిపి ఈ మిశ్రమాన్ని 24 గంటలు పులియబెట్టి, దీనికి 100 గ్రాములు తయోడికార్బ్ మందును కలిపి విషపు ఎర తయారు చేసుకోవాలి. ఈ విషపు ఎరను మొక్క సుడిలో ఉదయం లేదా సాయంత్రం వేసుకోవడం వల్ల ఎదిగిన లార్వాలను నియంత్రించవచ్చని తెలిపారు.

# యుగాలు మారినా తలరాతలు మారలేదు

**టీ మీడియా ఫిబ్రవరి 08, భద్రాచలం టౌన్ :**



దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున మెడికల్ కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి దళిత మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు పాల్గొని మాట్లాడుతూ యుగాలు మారిన తల రాతలు మారలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఏఎంసీ కాలనీ లోనే 20 మంది ఇల్లు లేక అద్దె ఇంట్లో జీవిస్తూ దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు అని, భద్రాచలంలో అద్దెకు నివసిస్తున్న వారు ఎంతమంది ఉన్నారో మీరే అర్థం చేసుకోండి, గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ లు ఇస్తానని చెప్పి ఇవ్వలేదు, ఈ ప్రభుత్వంలో నైనా డబల్ బెడ్ రూమ్ లు ఇస్తారు అనుకుంటే అందని ద్రాక్ష లాగే అయింది, ఈ ప్రభుత్వంలో కూడా అందకుండా పోయేలా ఉంది అని, ఇకనైనా ఈ గవర్నమెంట్లో ఇల్లు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లులు కట్టించాలని అని, పట్టణంలో ఉన్న నిరుపేదలకి ఇల్లు స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టే విధంగా ఉండాలని అది గత ఈ ప్రభుత్వం లో చెప్పింది నెరవేర్చాలని, స్వసంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్న ఇంకా పేదరికం పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాంతిరాజు, బర్ల రామకృష్ణ, రాజు, యేసు, సామేలు, శీను, దశ బాబు పాల్గొన్నారు.

# కృష్ణా రివర్ క్రాసింగ్ ఈత పోటీలలో ఖమ్మం వాసికి ద్వితీయ బహుమతి

**టి మీడియా, ఫిబ్రవరి 8, ఖమ్మం :**




ఆదివారం విజయవాడలో జరిగిన కృష్ణా రివర్ క్రాసింగ్ 1.5 కిలోమీటర్ల ఈత పోటీల్లో నుండి ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నుండి మొత్తం 22 మంది స్విమ్మర్లు పాల్గొనగా 71 ఏళ్ల పైబడిన వయస్సు కేటగిరీలో ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ స్విమ్మర్ బోడేపూడి నాగేశ్వరరావు ద్వితీయ బహుమతి సాధించినట్లు ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కోదాటి గిరి మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల నుండి మొత్తం ఆరు వందల యాభై మంది స్విమ్మర్లు వయస్సు ఆధారంగా ఎనిమిది కేటగిరీలో విజయవాడ కు చెందిన ఆక్వా డెవిల్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారునిర్వహించిన ఈత పోటీల్లో పాల్గొనడం జరిగింది అని ఖమ్మం నుండి మొత్తం 22 మంది స్విమ్మర్లు తమ అసోసియేషన్ నుండి పాల్గొన్నారు అని పేర్కొన్నారు.పదేళ్ళ చిన్నారుల నుండి డెభై ఐదేళ్ల వయో వృద్దులు సైతం వయస్సును లెక్క చేయకుండా ఈత పోటీల్లో పాల్గొని అద్భుత ప్రదర్శన చేసారని వారందరికీ తమ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియచేస్తున్నామని అన్నారు.విజయవాడలో నిర్వహించిన ఈత పోటీల్లో తనతో పాటు అసోసియేషన్ కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తూము శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాపలమడుగు నర్సింహారావు,ఎక్సిక్యూటివ్ సభ్యులు సుబ్రహ్మణ్యం శర్మ, గోవింద్ దారక్, ప్రవీణ్ కుమార్, తిరుపతయ్య,నల్లు వెంకట్ రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసరావు, చిన్నారులు మోక్షజ్ఞ, భగత్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# రేగళ చంద్రావు మృతికి సిపిఎం నివాళి

**టి మీడియా ఫిబ్రవరి 8 కామేపల్లి:**



సిపిఎం పార్టీ సభ్యుడు రేగళ్ల చంద్రావు గుండెపోటుతో నిన్న సాయంత్రం ఐదు గంటలకు మృతి ఆయన మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు ఈ సందర్భంగా ఆయన మృతదేహంపై సిపిఎం జెండాలు కప్పి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం మాట్లాడుతూ చంద్రావు కుటుంబం తాతల తండ్రుల నుండి ఇప్పటివరకు మూడు తరాలు సిపిఎం పార్టీగా ప్రజలలో మమేకమై ఉన్నారు ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మన కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ భవిష్యత్తులో వాళ్ల కుటుంబానికి సిపిఎం పార్టీ అండదండగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి బాదావత్ శ్రీను దమలపాటి ప్రసాద్ పార్టీ సీనియర్ కార్యకర్త పొద్దుటూరు అనంత రాములు ఎస్కే హుస్సేన్ నాగభూషి లావుడియా బావుసిగ్ నాగరాజు చింతల సత్యం రేగళ్ల మంగయ్య చింతల సత్యం రేగళ్ల శ్రీహరి గ్రామస్తులు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరవెండిలో మెగా రక్తదాన శిబిరం

**టీ మీడియా ఫిబ్రవరి 08, భూర్గంపాడు :**



ఇరవెండి యువసేన, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన తలసేమియా వ్యాధి గ్రస్తులకొరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా ఇరవెండి గ్రామపంచాయతీ సర్పంచ్ గుండి బాబురావు, ఉపసర్పంచ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. తల సేమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి అని, ఈ వ్యాధి వచ్చిన వాళ్లకి 15 నుండి 20 రోజుల కి ఒకసారి బ్లడ్ ఎక్కించాల్సి వస్తుంది. లేనిచో వాళ్ళ ప్రాణానికి ప్రమాదం తలసేమియా వ్యాధి గ్రస్థుల కొరకు రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇరవెండి యువసేన, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారికి అభినందనలు తెలియజేసారు. అలానే ఈ శిబిరం లో సిఆర్పియఫ్ కోబ్రా కానిస్టేబుల్ టీమ్ కూడా పాల్గొని రక్త దానం చేసారు, వారికీ కూడా హృదయ పూర్వక అభినందనలు తెలియజెస్తున్నాం అని, ప్రాణాలు కాపాడే వారు డాక్టర్, రక్తాన్ని ఇచ్చి ప్రాణాలు కాపాడే రక్త దాతలు కూడా డాక్టర్ తో సమానం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో యువసేన సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శివస్వాముల ఇరుముడి

**టీ మీడియా, ఫిబ్రవరి 8,పెబ్బేరు :**



పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రామలింగేశ్వర స్వామి దేవాలయం లో ఆదివారం ఇరుముడి కార్యక్రమంలో భాగంగా ఉదయం నుంచి శివయ్యకు హోమం అభిషేకాలు ఇరుముడి కార్యక్రమశీ జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ భక్తాదులు మొత్తం 110 మంది శివ స్వాములు ఇరుముడి కట్టుకోవడం జరిగింది భక్తులకు రామలింగేశ్వర స్వామి మంగళ హారతి మరియు తీర్థప్రసాదాలు అన్నదానశీ ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు భక్తులు గుడి నిర్మాణంలో ఉంది కావున తమకు తోచిన విరాలాలు ఆలయ కమిటీ వారికి అందజేశారు అధిక సంఖ్యలో భక్తాదులు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# విగ్రహ ప్రతిష్టపానకై లక్ష విరాళం అందజేత

**టీ మీడియా ఫిబ్రవరి 8, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లాటేక్మాల్ మండల పరదిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు వేల్పుగొండ గ్రామ సర్పంచ్ నిరుడి దాస్ ఆదివారం ఒక లక్ష రూపాయల విరాళాన్ని నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృధికి తనవంతు సహాయం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు జి ప్రవీణ్ కుమార్ పటేల్, సభ్యులు అబ్బని వెంకట్, కలాలి నాగార్జున గౌడ్, బోయిని శ్రీకాంత్, ప్రణయ్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# ఓరుగల్లు గడ్డపై రాకెట్ ప్రయోగం

- **ఆకాశంలోకి దూసుకెళ్లనున్న 'రుద్రమ' రాకెట్**

**టి మీడియా, ఫిబ్రవరి 8,వరంగల్:**




చారిత్రక నగర కీర్తి కిరీటంలో మరో మణిహారం చేరబోతోంది. విద్యా, సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందుతున్న ఓరుగల్లు గడ్డపై మొట్టమొదటిసారిగా ఒక మోడల్ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధమైంది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 28న నిర్వహించ తలపెట్టిన ఈ అద్భుత ఘట్టం, అటు విద్యార్థుల్లో ఇటు సామాన్య ప్రజల్లో అంతరిక్ష విజ్ఞానంపై సరికొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇస్రో స్పేస్ ట్యూటర్ , ఏటీడీఆర్ఎల్ వ్యవస్థాపకుడు శశాంక్ భూపతి నేతృత్వంలో రూపొందిన ఈ ప్రాజెక్టుకు వరంగల్ నిట్ , కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నాయి.కాకతీయ వీరనారి రాణి రుద్రమదేవి సాహసానికి ప్రతీకగా ఈ మోడల్ రాకెట్‌కు 'రుద్రమ' అని నామకరణం చేశారు. ఫిబ్రవరి 28వ తేదీన హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానం ఈ చారిత్రక ప్రయోగానికి వేదిక కానుంది. ఈ ప్రయోగానికి ముందు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సైన్స్ , అంతరిక్షంపై విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహిస్తారు. ఈ సదస్సు ముగిసిన వెంటనే 'రుద్రమ' రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి , భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనల వైపు వారిని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు.కేవలం రాకెట్ ప్రయోగంతోనే ఆగకుండా, ఖగోళ ప్రియుల కోసం మరిన్ని ఆసక్తికరమైన ఏర్పాట్లు చేశారు. ఈ నెల 15వ తేదీ నుండి 27వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు భద్రకాళి ట్యాంక్ బండ్‌పై ప్రత్యేకంగా టెలిస్కోపులను ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా నక్షత్రాలను, గ్రహాలను వీక్షించే (స్టార్ గేజింగ్) అరుదైన అవకాశం నగరవాసులకు కలుగుతుంది. ఈ కార్యక్రమాలన్నింటిలో పాల్గొనేందుకు పాఠశాల , కళాశాల విద్యార్థులకు, అలాగే ఆసక్తి గల వారికి ప్రవేశం పూర్తిగా ఉచితం. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో జరుగుతున్న ఈ వేడుకలు నగరంలో సైన్స్ పట్ల సరికొత్త చర్చకు దారితీస్తున్నాయి.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిండ్రు

- **ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**టి మీడియా, ఫిబ్రవరి 8, క్యాతనపల్లి :**



బీఆర్ ఎస్ హయాంలో రాష్ట్రాన్ని దోచుకొని అప్పులకుప్పగా మార్చారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను దోచుకొని 7లక్షల కోట్లు అప్పుల ఊబీలోకి నెట్టారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా.. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తున్నామన్నారు.మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్? ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడిన ఎంపీ వంశీకృష్ణ.. కాంగ్రెస్? తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్? పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్? ప్రభుత్వం వచ్చాకచెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే చెన్నూరు నియోజకవర్గంలో 500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. 3500 మంది ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించామన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో రూ.150 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు ఎంపీ వంశీకృష్ణ.మంత్రి వివేక్? వెంకటస్వామి చెన్నూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. బెల్లంపల్లి నియోజకవర్గంలో జాబ్? మేళా నిర్వహించరి రెండు వేల మంది నిరుద్యోగుల కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు.బీఆర్?ఎస్? హయాంలో ఇసుక దందాలు, భూదందాలు చేసి దోచుకున్నారని ఆరోపించారు ఎంపీ వంశీకృష్ణ. బాల్క సుమన్? ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదన్నారు. పైగా ఉద్యోగాలిప్పిస్తామని ఎమ్మెల్యే లెటర్స్? కి కూడా డబ్బులు తీసుకున్న ఘతన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్? ది అని విమర్శించారు.కాంగ్రెస్? పార్టీ తోను మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఎన్నికల్లో కాంగ్రెస్? అభ్యర్థులను గెలిపించుకొని మున్సిపాలిటీ, కార్పొరేషన్ల అభివృద్ధి సహకరించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

- **కలెక్టర్ డాక్టర్ సత్యశారద**

**టి మీడియా, ఫిబ్రవరి 8,కాశీబుగ్గ :**



మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్?లో వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గోదాములను కలెక్టర్ పరిశీలించారు. నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# మితిమీరుతున్న కోతుల బెడద

- **ఇబ్బందుల్లో ప్రజలు**

**టి మీడియా, ఫిబ్రవరి 8, కొడిమ్యాల :**

మండల కేంద్రంతో పాటు మండలంలోని చాలా గ్రామాల్లో కోతుల సంతతి రోజురోజుకి వృద్ధి చెంది వాటి బెడద మితిమీరిపోతుంది. ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, బడులు, వ్యవసాయ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా వానర సైన్యమే. వీటి బెడదను నివారించడానికి తగు చర్యలు తీసుకుంటున్నా తిరిగీ మళ్లీ గ్రామాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇండ్ల పైకప్పులను చిందర వందర చేయడం, ఇండ్లలోకి చొరబడడం, పంటలను పాడు చేయడం, మనుష్యులపై దాడి చేస్తూ గాయపర్చడం చేస్తున్నాయి. అక్కడక్కడా గాయపరుస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. నూతన ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కోతుల సంతతిని అరికట్టి వాటి బెడద నుండి విముక్తి కల్గజేయాని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్ సిండికేట్‌పై దాడులు

**టి మీడియా, ఫిబ్రవరి 8,హైదరాబాద్:**




హైదరాబాద్, ఢిల్లీ, ముంబయిలో జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం ఆదివారం సోదాలు నిర్వహించింది. జీఎస్టీ ఎగవేత, అక్రమ లావాదేవీల విషయంలో కేసు నమోదు కావాడంతో ఆన్ లైన్ గేమింగ్ సంస్థ అయిన వెగోఫిన్ డిజిటల్ సొల్యూషన్స్ కార్యాలయాల్లో దాడులు చేసినట్లు అధికారులు తెలిపారు. రూ.5000 కోట్ల విలువైన ఆన్ లైన్ గేమింగ్ సిండికేట్ పై దాడులు చేసి గేమింగ్ సంస్థ దేశవ్యాప్తంగా నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ గేమింగ్ సిండికేట్ కు ముంబయికి చెందిన వైఎస్ ప్రభు కుమార్, హైదరాబాద్ కు చెందిన రాజశేఖర్ రెడ్డిలు ప్రధాన సూత్రధారులుగా ఉన్నట్లు అధికారులు దర్యాప్తుల్లో తేలింది.

# టి మీడియా (తెలుగు డిజిటల్ ) గురించి చులకన వాక్యాలు చేస్తున్న వారి కోసం...




- 2016లో (40 ఏళ్లగా జర్నలిజంలో ఉన్న వ్యక్తి నిర్వాహకుడిగా ఉన్న వ్యక్తి నిర్వహణ) తెలుగురాష్ట్రాలలో స్థాపించబడిన తొలి డిజిటల్ మీడియా, కరోనాలో కూడా పత్రిక నడిపి డిజిటల్ మీడియా అవసరం గురించి చెప్పిన సంస్థ
- 2021లో కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా నిర్వాహణకి అనుగుణంగా అప్‌డేట్ అయి, స్వీయ నియంత్రణ కమిటీ /
- ఫిర్యాదుకు ప్రత్యేక విభాగం కలిగిన వివరాలు /జీఎస్టీ నెంబర్ కూడా బహిర్గతం చేసిన/చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
- న్యూస్ ఏజెన్సీతో పాటు 14 రకాల మీడియా సర్వీస్‌లు, ప్రపంచ వ్యాపితంగా సేవలు అందిస్తున్న సంస్థ.
- స్పష్టమైన విధానం/పనిలో అంకితభావం కలిగిన టీమ్ కలిగి /ఎవరికి చెంచాగిరి చెయ్యని/డబ్బుకు కాకుండా
- మానవత్వం విలువులతో నడుస్తున్న సంస్థ.
- తాజాగా వెబ్‌సైట్స్ కంట్రోలర్ ఆడిటర్ జనరల్ (కాగ్) సర్టిఫికెట్ (సర్క్యులేషన్‌లాగా) పొందిన సంస్థ
- ప్రధాన కార్యాలయం, సబ్ కార్యాలయాలు కలిగి 24/7 ఫోన్‌కి సైతం అందుబాటులో ఉన్న సంస్థ
- స్పాట్ న్యూస్ స్పీడ్ ఇవ్వటం తో పాటు, ప్రతీ ప్రత్యేక కథనం నిర్థిష్ట ఆధారాలతో గప్స్ లేకుండా ఇస్తున్న మీడియా.
- నిరంతర అధ్యయనం /సమీక్ష /ఆత్మ విమర్శన
- లౌకికత్వం -ప్రజా పక్షం అనే విధానంతో ముందికి..
- బ్రోకరిజం /బంధు ప్రీతీ/వ్యక్తిగతం లేని జర్నలిజం అందిస్తున్న,8000 వేల మందితో అతి పెద్ద నెట్ వర్క్ కలిగిన సంస్థ..
- ఈవినింగ్ ఎడిషన్ ప్రింట్‌కి హైదరాబాద్ వరకు అనుమతి పొంది. ఈ చూపించి E-పేపర్ అని చెప్పుకోవడం లేదు.

నోట్ :పైవి అన్ని నచ్చినవారు సుమారు 20 వేల మంది సగటున మా వెబ్సైట్‌లు విక్షణ చేస్తున్నారు.. పై విషయాలపై కనీస అవగాహన లేని /జర్నలిజం పేరు చెప్పుకొని బ్రతుకు ఈడుస్తున్న చెంచాగాళ్ళ టి మీడియా గురించి చేసే. చులకన మాటలకు మా సమాధానం

ఇట్లు
**టి మీడియా కుటుంబం**

# పవన్‌ను కలవాలనుకుంటున్నా

## -ఎమ్మెల్యే శ్రీధర్-వీణ ఎపిసోడ్‌లో ట్విస్ట్..



**టి మీడియా, ఫిబ్రవరి 8, అమరావతి:**
రోజుకో వీడియో.. పూటకో ట్విస్ట్.. ఇలా జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కాంట్రవర్సీ కంటిన్యూగా హెడ్‌లైన్స్‌లోకి వస్తోంది. బాధితురాలు హర్ష వీణ వరుసగా.. వీడియోలు, చాటింగ్‌లు విడుదల చేస్తూ.. ఈ ఎపిసోడ్‌లో ఆసక్తికర విషయాలను తెరపైకి తీసుకువస్తున్నారు. అరవ శ్రీధర్‌కు తనతోనే కాదు, మరికొంత మంది అమ్మాయిలతో కూడా సంబంధం ఉందని ఆరోపించారు వీణ.. శ్రీధర్ తనతో అలాగే మరికొంత మంది అమ్మాయిలతో చేసిన చాటింగ్‌లు, కార్ లో రైడింగ్ ఇలా పలు వీడియో బాంబులను పేల్చింది. ఇలాగే మాట్లాడితే తన దగ్గర వెయ్యికి పైగా వీడియో స్క్రీన్ రికార్డ్స్ ఉన్నాయంటూ అరవ శ్రీధర్‌కు వార్నింగ్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలోనే.. హర్ష వీణ మరో వీడియో విడుదల చేసి.. ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన విషయంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేసింది.. వ్యక్తిగత అంశాన్ని కావాలనే కొందరు రాజకీయాలు చేస్తున్నారంటూ వీడియోలో చెప్పింది.ఈ మేరకు అరవ శ్రీధర్ బాధితురాలు హర్షవీణ ఆదివారం వీడియో విడుదల చేశారు. తన విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని.. వ్యక్తిగత అంశాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని పేర్కొంది.. అవకాశం ఇస్తే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను కలిసి ఆధారాలు ఇస్తానని హర్ష వీణ పేర్కొన్నారు. తనది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు హర్షవీణ. తన తప్పులేదు కాబట్టే పోరాటం చేస్తున్నానని హర్షవీణ చెప్పుకొచ్చింది.

# గురవమ్మ తల్లి ఆలయంలో బోర్ నిర్మాణం

## సాయం అందించిన పర్సా కుటుంబం



**టీ మీడియా,ఫిబ్రవరి08,సింగరేణి(కారేపల్లి):** సింగరేణి మండలం పేరుపల్లి లో శ్రీ గురువమ్మ తల్లి ఆలయంలో పరస కుటుంబం ఆర్థిక సహాయంతో ఆదివారం బోర్ నిర్మాణ పనులను చేపట్టారు. సింగరేణి మండలంలో ప్రముఖ జాతర ఆయన గురువమ్మ తల్లి జాతర లో ,జలబిందెల కార్యక్రమాని ఘనంగా నిర్వహిస్తారు. ఆ కార్యక్రమానికి గ్రామంలోని ముదిరాజు యువకులు బావి నుండి నీళ్లు తీసుకువచ్చి గ్రామంలో ఊరేగించి అమ్మవారికి అభిషేకం చేసే ఆనవాయితీ ఉంది. జలాభిషేకానికి నీరు తీసుకువచ్చే బావి పూడిపోయింది. దీన్ని దృష్టి లో పెట్టుకుని అమ్మ వారి జాతరకు జలబిందెల, బలి అన్నం వండడానికి పర్సా వారి కుటుంబ సభ్యులు సూర్య ప్రకాష్,ఛాయాదేవి ల జ్ఞాపకార్థం ఆలయం ప్రాంగణంలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గుడి కమిటీ సభ్యులు, పర్సా కుటుంబ సభ్యులకప కృతజ్ఞులు తెలిపారు .ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులు, రాధ కృష్ణ, హేమ చందర్ రావు, ప్రకాష్ దత్తు(సాయి), శేషగిరిరావు, రాఘవేంద్ర రావు , కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం, సముద్రాల వీరన్న,గ్రామ పెద్దలు పులకాని సత్తి రెడ్డి, మద్యనపు శ్రీను, భోగిన్ని రంగయ్య, రాయల సురేష్, తానం శ్రీనివాస్ రెడ్డి, అప్పారావు, అజ్మీర తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ పసుమర్తి అద్వర్యంలో ప్రచారం

**టీ మీడియా,ఫిబ్రవరి8,వైరా :**
ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ ఇన్చార్జి రవాణా శాఖ మాజీ మంత్రిపువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు వైరా మున్సిపాలిటీలో సిపిఎం సిపిఐ బలపరిచిన బి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత విజయం కోసం గడపగడపకి వెళ్లి కారు గుర్తుకి ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తూ సునీత ప్రతి కుటుంబంలోని మహిళలకు బొట్టు పెడుతూ కారు గుర్తుకు ఓటేయాలని బాలెట్ నమూనాలో కారు గుర్తు నెంబర్ (3 ) కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వెయ్యాలని వివరించడం జరిగింది డివిజన్ ఇంచార్జి ఆర్యవైశ్య ప్రముఖులు ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్ మోహన్ రావు. బి ఆర్ ఎస్ నాయకుడు కట్టా నాగేశ్వరావు పద్మావతి. వాసవి మాదినేని దుర్గాప్రసాద్. మిట్టపల్లి కిరణ్ .కొల్లా రాంబాబు. రంగా సత్యనారాయణ . మాడపాటి వెంకటేశ్వర్లు .రేగళ్ల ఆర్ వి. రావూరి సురేష్. ముఖ్య నాయకులందరూ పాల్గొనడం జరిగింది.

# క్లైమాక్స్‌కు చేరిన ప్రచారం




## -హోరాహోరీగా నేతల ప్రచారం..

**టి మీడియా, ఫిబ్రవరి 8, హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది. సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచార హోరు ముగియనుంది. రెండు వారాలుగా ప్రధాన పార్టీల ప్రచారపర్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. సాయంత్రంతో ప్రచారానికి తెరపడుతుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆఖరి ప్రయత్నాల్లో మునిగిపోయారు. ప్రచారానికి కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో అన్ని పార్టీల అగ్రనేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 5 నుంచి 6 మున్సిపాలిటీలను చుట్టేస్తూ సుడిగాలి ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి బహిరంగసభల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. ఇటు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రోడ్‌షోలు, సుడిగాలి పర్యటనలతో ప్రచారం హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ తరపున ప్రచార బరిలోకి దిగిన కేటీఆర్, హరీష్ రావు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో ప్రచారంపై దృష్టి పెట్టారు. బీజేపీ ప్రచారంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాంచందర్ రావులతో పాటు పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ నేతలు చేస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, మాజీ ఎంపీ నవనీత్ కౌర్ బీజేపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇటు అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు పాదయాత్రలు, బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ నిఘా వ్యవస్థను సిద్ధం చేస్తోంది. ఈ నెల 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. 13న కౌంటింగ్ నిర్వహిస్తారు. 100శాతం వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షిస్తామని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రకటించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ రాష్ట్ర ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటూ 30 జిల్లాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో 11,000 కంటే ఎక్కువ స్మార్ట్ కెమెరా యూనిట్లను ఏర్పాటు చేస్తోంది. రెండు వారాలుగా హోరా హోరీగా జరిగిన పార్టీల ప్రచార పర్వంతో పురపాలికల ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో ఈ నెల 13న కౌంటింగ్‌లో తేలిపోనుంది.

# ఏపీలో బర్డ్ ఫ్లూ..



## -వేల సంఖ్యలో కోళ్ల మృతి

**టి మీడియా, ఫిబ్రవరి 8, అన్నమయ్య:** జిల్లాలోని సదుం మండలంలో బర్డ్ ఫ్లూ వైరస్ కలకలం రేపుతోంది. మండలంలోని పలు గ్రామాల్లో కోళ్లు భారీ సంఖ్యలో మృత్యువాత పడటంతో రైతులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. సదుం మండలంలోని పుట్టావాండ్ల పల్లి, కంభంవారిపల్లి, అమ్మగారి పల్లి గ్రామాల్లోని కోళ్ల ఫారాల్లో గత కొన్ని రోజులుగా అసాధారణ రీతిలో కోళ్లు మరణించాయి. దాదాపు 24 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు అధికారులు ధృవీకరించారు. మృతి చెందిన కోళ్ల నమూనాలను మధ్యప్రదేశ్‌లోని భోపాల్ గల హై సెక్యూరిటీ యానిమల్ డిసీజ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌కు పంపగా.. అక్కడ బర్డ్ ఫ్లూ సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం బ్లీచింగ్ పౌడర్, సున్నం ఉపయోగించి మృతి చెందిన కోళ్లను సురక్షితంగా ఖననం చేశారు.

### రంగంలోకి అధికార యంత్రాంగం

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ పరిస్థితిని సమీక్షిస్తూ, వైరస్ ప్రభావిత ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన కోళ్ల ఫారాల రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందిస్తామని కలెక్టర్ ప్రకటించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ అంశంపై నివేదికలను నేరుగా సీఎం కార్యాలయానికి పంపిస్తున్నారు.

### ప్రజలకు వైద్యుల కీలక సూచనలు

వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రజల్లో నెలకొన్న భయాలను పోగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కోళ్ల నుండి మనుషులకు ఈ వైరస్ సోకే అవకాశాలు చాలా తక్కువని అధికారులు చెబుతున్నారు. 100 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడి మీద ఉడికించిన మాంసంలో వైరస్ ఉండదని కాబట్టి బాగా ఉడికించిన మాంసాన్ని తీసుకోవాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు కనీసం 10 రోజుల పాటు కోడి మాంసం, గుడ్లు తినకపోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

### హెల్ప్‌లైన్ నెంబర్లు

అన్నమయ్య జిల్లాలో ఎక్కడైనా కోళ్లు అసాధారణ రీతిలో మరణిస్తే వెంటనే 7013914401, 9398262752 తమకు సమాచారం అందించాలని కోరారు.



## మెట్రో ఛార్జీల పెంపు

# నిలిపివేత

**టి మీడియా, ఫిబ్రవరి 8, బెంగళూర్:**
ఛార్జీల పెంపుపై బెంగళూర్ మెట్రో వెనక్కి తగ్గింది. 2026, ఫిబ్రవరి 9 నుంచి ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. ప్రజా వ్యతిరేకత, రాజకీయ దుమారం చెలరేగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ స్పష్టం చేసింది.ఈ మేరకు ఆదివారం (ఫిబ్రవరి 8) ఒక ప్రకటన విడుదల చేసింది. “2026, ఫిబ్రవరి 9 నుంచి ఛార్జీల పెంపు నిర్ణయాన్ని నిలిపివేస్తున్నాం. బోర్డు సమీక్ష తర్వాత తుది నిర్ణయం తెలియజేస్తాం. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పాత ఛార్జీలే అమలు అవుతాయి” అని పేర్కొంది. బెంగళూరు వాసులకు సురక్షితమైన, సరసమైన సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించింది.కాగా, ఫిబ్రవరి 9 నుంచి టికెట్ రేట్స్ హైక్ చేయాలని బెంగళూర్ మెట్రో నిర్వాహకులు భావించారు. ఈ మేరకు ఛార్జీల పెంపుపై 2026, ఫిబ్రవరి 5న ప్రకటన చేశారు. సవరించిన ధరల ప్రకారం.. 2 కి.మీ వరకు ప్రయాణానికి రూ.10 నుంచి రూ.11, 15 కి.మీ నుంచి 20 కి.మీ మధ్య దూరానికి రూ.70కి బదులుగా రూ.74 పెంచారు. 30 కి.మీ దాటి ప్రయాణాలకు గరిష్ట ఛార్జీ రూ.90 నుంచి రూ.95కి పెంచాలని నిర్ణయించారు. అయితే.. ఛార్జీల పెంపుపై ప్రయాణికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది.అలాగే.. టికెట్ ధరల పెంపుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పీడిస్తోందని బీజేపీ విమర్శలు గుప్పించింది. మెట్రో ఛార్జీలను నిర్ణయించడానికి లేదా సవరించడానికి తమకు ఎటువంటి చట్టపరమైన అధికారం లేదని.. మెట్రో రైల్వేస్ (ఆపరేషన్ ఌ నిర్వహణ) చట్టం ప్రకారం ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వతంత్ర ఛార్జీల ప్యానెల్‌పై ఉంటుందని ప్రభుత్వం బీజేపీ కౌంటర్ ఇచ్చింది. మొత్తానికి టికెట్ ధరల పెంపుపై సర్వత్రా విమర్శలు రావడంతో మెట్రో నిర్వాహకులు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు.

టీ-మీడియా పత్రిక
న్యూస్ వెబ్‌సైట్ కోసం
స్కాన్ చేయండి.. స్పాట్ న్యూస్
స్పీడ్‌గా తెలుసుకోండి
శనగపాటి మురళీకృష్ణ, ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ-మీడియా (డిజిటల్) కుటుంబం
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS MEDIA
epaper,www.tmedia.net.in YouTube facebook